ప్రజాశక్తి

Vol. 2, no. 101

(Apr. 16, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 101

(Apr. 16, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

## నెల్లూరు బకింగ్‌హాం మిల్లు కార్మికనాయకుల అరెస్టు

మద్రాస్, ఏప్రియల్ 15

నేడు తెల్లవారేముందు బకింగ్‌హాం కర్నాటిక్ మిల్లు కార్మికసంఘ కార్యదర్శినీ, ఉపాధ్యక్షులనూ ప్రజారక్షణ చట్టంక్రింద పోలీసులు అరెస్టు చేశారు. నిన్న మధ్యాహ్నం ఇద్దరిని అరెస్టుచేశారు. అందరినీ రాయవేలూరు జైలుకు తీసుకుపోయారు. మద్రాసులో 144 సెక్షన్ కూడా జారీచేయబడింది.

Regd. No. 4486

4 పేజీలు అణా

# ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2 ] బెజవాడ 16—4—47 బుధవారం [ సంచిక 101

## ఆర్డినెన్సు డిపోలో 16 వేలమంది సమ్మె

కాన్పూర్, ఏప్రిల్ 14

అఖిలభారత ఆర్డినెన్సు ఫ్యాక్టరీ కార్మికసంఘం ఫెడరేషన్ నిర్ణయాన్ననుసరించి కాన్పూరులో సెంట్రలు ఆర్డినెన్సు డిపో గుడ్డలు టోపీలు తయారుచేసే ఫ్యాక్టరీలలో 16 వేలమంది నేటి ఉదయంనుండి సమ్మె ప్రారంభించారు. పికెటింగ్ చేశారనే కారణాన 45 మందిని పోలీసులు అరెస్టు చేశారు. క్వీన్సు పార్కులో జరుగుతున్న కార్మికుల సభను చెదరగొట్టారు.

# పరిశ్రమలు ప్రభుత్వ పరం చేసేందుకు వెనుకంజ

## ఉత్పత్తికి కార్మిక సహకారం అవసరమని నెహ్రూ

## పరిశ్రమాభివృద్ధికి విశ్వేశ్వరయ్య సూచనలు

### పారిశ్రామిక యజమానుల సభ

న్యూఢిల్లీ, ఏప్రియల్ 14

అఖిలభారత పారిశ్రామిక యజమానుల వార్షికసమావేశం నేడిక్కడ జరిగింది. సర్. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అధ్యక్షతవహించారు. సభను పండిత నెహ్రూ ప్రారంభిస్తూ ఇలా ఉపన్యసించారు:

"భారతదేశంలో పరిశ్రమలను పెంపొందించాలి. అవి త్వరగా కావాలి. ఈ విషయం అందరూ గుర్తించారు. కాని మనదేశం నేడొక ప్రత్యేక దశలో ఉన్నది. ఇప్పటికీ భారతదేశం రాజకీయంగా స్వతంత్రంకాలేదు అయినప్పటికీ మిగత అగ్రిమ దేశాలలాగా కాక స్వేచ్ఛతో వ్యవహరిస్తున్నది. క్రమంగా మనం ప్రపంచంలో ప్రధాన దేశంగా వ్యవహరించగలం. భవిష్యత్తులో ఇండియా పారిశ్రామికంగా అభ్యుదయవంతమైన దేశం కాగలదు.

"మన కష్టాలను దుఃఖించ నవసరంలేదు. ఆసియా మహాసభలో మనం అధమ స్థితిలో వున్నామా! పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలనుండి మనమెంతో నేర్చుకోవాలి. వారినను సరించాలి. కాని కేవలం కాపీవలె అనుకరించరాదు. మన దేశావసరాలకు గుణంగా వారిననుసరించాలి. ఇంగ్లాండు, అమెరికాలకు ప్రతిబింబంగా మనం తయారు కారాదు.

"ఒకరిని నిందించడం ఇంక మానుకోవాలి. రాజకీయ స్వాతంత్ర్యం అన్నిటికన్నా ముఖ్యం గనక అందుకై పోరాడాలి. కాని అదిఇప్పుడు వస్తున్నది. ఇక ఆర్థిక స్వాతంత్ర్యానికై మనం పోరాడాలి.

"పరిశ్రమాభివృద్ధి 40 కోట్లప్రజలకు సౌఖ్యం చేకూర్చాలిగాని ఏకొందరికోకాదు. సామాన్యప్రజల జీవితస్థాయి పెరగాలి. ఇంగ్లాండు, అమెరికాలో జరిగిన కష్టనష్టాలన్నీ పడకుండా ఐదేళ్ళలో మనం వారిలాగా ముందుకు పోవాలి.

"ప్రభుత్వ ఆర్థిక విధానమేదో ప్రకటించమంటున్నారు. త్వరలోనే అదిచేస్తాము. ఒక తేదీని మాత్రం నిర్ణయించలేము. పరిశ్రమలను ప్రభుత్వపరంచేసే విషయమై నా అభిప్రాయంలో ప్రభుత్వాన్ని నిర్బంధించను. ఈ సభలో ప్రభుత్వం పరిశ్రమలకు సాయపడాలన్నారు. కాని పరిశ్రమల్లో జోక్యం తీసుకోకూడ దంటున్నారు. ఇది మాత్రం సాధ్యపడదు.

### ఉత్పత్తికి కార్మికుల సహకారం అవసరం

"ఉత్పత్తి పెరగాలని ప్రభుత్వం కోరుతున్నది. అదెలాగు అన్నదే సమస్య. కార్మికులకు యజమానులకు సామరస్యం లేకపోతే, పరిశ్రమల్లో తగాదా అలాగేఉంటే మనం ముందుకుపోలేము. ఒకచోట, రెండుచోట్ల రాజీ పడొచ్చు. కాని వాతావరణమంతా అలాగుంటే ఉత్పత్తి కుంటుపడుతుంది. కార్మికులకు రెండువేపులా ఒకవిధమైన పద్ధతులు జరగాలి. మనమొక విధమైన సహకార పద్ధతిని కనిపెట్టాలి.

"కార్మికవర్గం ఒక్క భారతదేశానికి మాత్రమే చెందినదికాదు. అమెరికాలోను, ఇంగ్లాండులోనుకూడ ఉన్నది. యుద్ధానంతర దశలో మనమున్నాం. ఈసంక్షోభం, ఆధునిక ప్రపంచానికి పాత ఆర్థికవ్యవస్థ సరిపడక పోవడంవల్లఏర్పడింది. ఇదితెలిసికూడా పాత పునాదులపై మనం నిర్మాణం కొనసాగించామంటే అది ఇసుకమేడ అవుతుంది. సంఘములో సంతృప్తిమీదనే ఉత్పత్తి, ఆర్థికాభివృద్ధి జరగాలి. అదిలేనిది మనకు భవిష్యత్తు లేదు.

### పరిశ్రమలను ప్రభుత్వపరం చేయడానికి వెనుకంజ

"ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులు పరిశ్రమలను ప్రభుత్వపరం చేయాలనికోరుతున్నారు. కాని అదంటే ఏమిటోతెలియక, పరిశీలించక అంటున్నారేమోనని నా భావం. వారెందుకలా కోరుతున్నారు? యుద్ధంలో చాలమంది విపరీతముగా డబ్బు గడించారు. చట్టవిరుద్ధంగానూ, అక్రమంగానుకూడ సంపాదించారు. ఇప్పుడు ప్రజలు ఆ పరిశ్రమల యజమానులను విమర్శిస్తున్నారు. ఈ విషయంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలి.

"పరిశ్రమలను ప్రభుత్వపరం చేసే విషయం సిద్ధాంతరీత్యాగాక ఆచరణదృష్టితో చూడాలి. అలా చూచినప్పుడు "ఇదిచేయాలి, ఇదికూడదు." అని రెండుమాటల్లోచెప్పలేము. సిద్ధాంతరీత్యాకాక నేటి పరిస్థితుల్లో మనశక్తి సామర్థ్యాలను గుర్తించి నిర్ణయించుకోవాలి. ఈ దశలో ఆర్థికదుస్థితి నెలా దాటడం అని ఆలోచించాలిగాని ఏవో ప్రణాళికలు వేసుకుంటూ కూచుంటే లాభంలేదు. ఏమైనా సరే ప్రభుత్వ కంట్రోలు కొంత ఉంటే తప్ప ప్రణాళికలేవీ సాగవు.

"నేటి పరిస్థితిలో వ్యక్తిగత వ్యాపారానికి చాల అవకాశం ఉండకతప్పదు. కాని ఈ వ్యక్తిగతవ్యాపారం కూడ ఒక ప్లానుకులోబడి జరగాలి."

తర్వాత పరిశ్రమల్లో శిక్షితులైన విద్యావంతులు తక్కువవున్నారన్నారు. పరిశోధనకు పారిశ్రామిక యజమానులు ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని నెహ్రూ అన్నారు.

### బొగ్గుగనుల్లో సమ్మె

ఝరియా బొగ్గుగనుల్లో కార్మికులు జీవితానికి తగిన జీతాలకోసం సమ్మెచేస్తున్నారు. ఆవిషయమై ప్రస్తావించి ఇరుపక్షంవారు కలిసి ఇబ్బందిని తొలగించాలని నెహ్రూ విజ్ఞప్తిచేశారు.

"నేనొకసారి ఝరియా వెళ్ళాను. అక్కడున్న కష్టాలను చూచి విభ్రాంతి చెందాను. నామట్టుకు నేనుకూడా అక్కడ పనిచేయలేను. కార్మికులు తమ పరిస్థితి బాగుపడాలని కోరడం నేను అర్థంచేసుకుంటాను. ఇటీవల అక్కడ పరిస్థితుల్లో ఏమి మార్పులు వచ్చాయో నాకు తెలీదు. అక్కడ సమ్మెలు జరుగుతున్నవని, అందువల్ల బొగ్గు ఉత్పత్తికి ప్రమాదమేర్పడుతుందనిఅన్నారు. గనుల్లో సమ్మెవచ్చినందువల్ల నీరు రావచ్చు. గనుల్లోప్రాణాపాయకరమైన ఉపద్రవం ఏర్పడవచ్చుఅనికూడ విన్నాను. ఇదివిన్నప్పుడు కార్మికులోకం పెద్దబాధ్యతను మీదవేసుకుంటున్నారనిపించింది. బొగ్గుగనులను విధ్వంసం చేసే కార్యాలేవీవారు చేయరాదు. అది దేశానికెంతో నష్టం. అక్కడతగాదాలుతీర్చేందుకు కొన్ని ప్రభుత్వసంస్థలున్నవి. అవి పక్షపాతంతో పనిచేస్తాయని ఎవరూ అనలేదు.

"అక్కడ శాంతి ఏర్పడాలని నేను కోరుతున్నాను."

### విశ్వేశ్వరయ్య ప్రసంగం

అధ్యక్షత వహించిన విశ్వేశ్వరయ్యగారు ఇలా ఉపన్యసించారు.

"వచ్చే అయిదేళ్ళలోను పరిశ్రమలకు 300 నుండి 600 కోట్లవరకు పెట్టుబడి పెట్టాలి. ఈ దృష్టితో అయిదేళ్ళ ప్రణాళికను తయారుచెయ్యాలి. ఇందుకు ప్రభుత్వ సంస్థలు కొన్ని ఏర్పడాలి. ఈ డబ్బులో మూడోవంతు ప్రభుత్వం పెట్టాలి. అందులో కొంత ప్రభుత్వపరమైన పరిశ్రమలకు పెట్టవచ్చును. ఒకఆర్థికసమితి ఏర్పడిఈకార్యక్రమాన్నిపర్యవేక్షణ చేస్తుండాలి. ఇంతకన్నా యెక్కువపెట్టుబడిపెట్టేపెట్టుబడిదారులను ప్రభుత్వం వారిని నిరుత్సాహ పరచరాదు.

"రాష్ట్రప్రభుత్వ బలంతో ఏ పారిశ్రామికులలో ఉత్పత్తి చేయాలనుకుంటే నిపుణులను పంపేవిదేశసంస్థలున్నవి. మనం కావాలంటే వారు షేర్లుకూడ కొంటారు.

### పరిశ్రమలనిప్పుడే ప్రభుత్వపరం చేయరాదట

"పరిశ్రమలను ప్రభుత్వపరం చేయాలంటున్నారు పారిశ్రామికులతో దీర్ఘచర్చలు జరపందే ఏప్లానూ మార్చరాదు. కనీసం ఆరేళ్ళవరకూ అలాంటిది జరగరాదు.

వెంటనే ప్రభుత్వం ఈ పనులుచేయాలి.

(1) యంత్రనిర్మాణానికి పెద్ద కర్మాగారాన్ని ఏర్పరచాలి. (2) శాస్త్రీయ విజ్ఞాన శాలలను ఏర్పరచాలి. (3) ఇంజనీయర్లు, కెమిస్టులు మొదలయిన వారితో సలహా సంఘాలను ఏర్పరచాలి. (4) మెకానికల్ ఇంజనీరింగు పత్రికల ప్రచురణకు మూడేళ్ళవరకు ప్రభుత్వం తోడ్పడాలి."

నిర్బంధవిద్య ఆయుధ యంత్రనిర్మాణం, సమర్థమైన సేనావాహిని అధిక వస్త్రోత్పత్తి, రసాయన పరిశ్రమలు, రవాణా యంత్రాల ఉత్పత్తి హెచ్చించాలని విశ్వేశ్వరయ్యగారుకోరారు.

తర్వాత సమావేశంలో పరిశ్రమలపై పన్నులువేసినందుకు ఖండిస్తూ ఒకతీర్మానం చేశారు. ప్రపంచ వ్యాపారాభివృద్ధి అవసరాన్ని గుర్తిస్తున్నామని ఇతర దేశాలతో వ్యాపార సంధులు చేసుకునేప్పుడు భారత పరిశ్రమలకు రక్షణగా ఉండాలని కోరారు.

భారీపరిశ్రమలు కేంద్ర ప్రణాళికకులోబడి ఉండాలని మరొక తీర్మానం చేశారు. రేపటికి సభ వాయిదాపడింది.

## సీతామహాలక్ష్మమ్మగారు గాజుల్లంక వచ్చారు

### రైతు స్త్రీల విజ్ఞప్తి

(మా విలేఖరి)

బందరు, ఏప్రియల్ 15

గాజుల్లంకలో కాల్పులు జరిగినతరువాత 13 వ తేదీన పోలీసు మూవమెంటుటెంటు వద్దకు స్త్రీలు తమకు జరిగిన అన్యాయాన్ని గురించి చెప్పుకోటానికి పోతుంటే పోలీసులు అటకాయించారు. కాంగ్రెస్ కొట్టామని బెదరించి ఆఫీసరువద్దకు పోకుండా చేశారు. పోలీసులు యింకా విచ్చలవిడిగా హడావుడి చేస్తూనేవున్నారు.

14 వ తేదీన పల్లభనేని సీతామహాలక్ష్మమ్మ యం. యల్. ఏ గారు గాజుల్లంక పరిస్థితులు విచారించటానికి వచ్చారు. స్త్రీలందరు పోయి ఈ హత్యాకాండను గురించి చెప్పి రక్తము ప్రవహించిన చోటు చూపించారు. రక్తము పడిన ప్రదేశములో కనపించకుండా వుండటానికై పోలీసులు గోతులు త్రవ్వారు. సీతామహాలక్ష్మమ్మగారు యిది గ్రహించారు. వీరనారి విస్సమ్మ తలపెంకు కూడా స్వయంగా చూశారు.

రైతులందరూ సీతామహాలక్ష్మమ్మగారి వద్దకు వెళ్ళి, ఈ భూములను మాత్రం ఎన్ని ప్రాణాలు పోయినా వదులుకోమని చెప్పారు. తమకష్టాలను మంత్రివర్గానికి తెలియజేయమని కోరారు. ఆమెగారు కూడా భూములు వదలి మీరు జీవించడంకూడా కష్టమేనని సానుభూతిగా చెప్పారు.

ఈ పరిస్థితులిలావుండగా గ్రామంలోని వ్యతిరేకులైన నరసయ్య, సోమయ్యలు కొందరు రౌడీలను తీసుకొచ్చి గ్రామంలో పెట్టారు. వీరందరిసహాయంతో రెల్లును కోసుకునిపోవాలని జమీందారు మనుష్యులు ప్రయత్నంలోవున్నారు. కాని జమీందారు ఆటలను రైతులు సాగనీయరు.

## ఢిల్లీ సంప్రతింపులు తేలేవరకు లీగు వర్కింగు కమిటీ సమావేశం కాదు

### కాంగ్రెస్ కార్యదర్శికి, లీగు కార్యదర్శి జవాబు

న్యూఢిల్లీ ఏప్రిల్ 14

సంయుక్త సమావేశం జరిపి సమస్యలను చర్చించేందుకు కొందరు ప్రతినిధులను పంపవలసిందని కాంగ్రెస్ వర్కింగుకమిటీ లీగును కోరుతూ గత సమావేశంలో తీర్మానించింది. ఈ విషయమై చర్చించేందుకు లీగు వర్కింగుకమిటీ ఎప్పుడు సమావేశం కానున్నదో తెలియజేయమని కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావుదేవు లీగు కార్యదర్శికి వ్రాశారు.

ఆ ఉత్తరానికి లీగు కార్యదర్శి లియాకతలీఖాన్ ఈరోజు సమాధానం పంపారు.

"ఇప్పుడు వైస్రాయి భారతనాయకులతో సంప్రతింపులు సాగిస్తున్నారు. ఈ దృష్టితో చూస్తే ఈ సంప్రతింపులలో ఏదో ఒక స్థితి దశ వచ్చేవరకు వర్కింగుకమిటీ సమావేశం జరిగే అవకాశంలేదు.

"ఇంకా సంప్రతింపులు ముగియకపోవడం వల్ల లీగు వర్కింగుకమిటీ సమావేశానికి ఏ తేదీనీ నిర్ణయించలేదు."

### భారత రాజకీయాల్లో కొండజాతులు కల్పించుకోరు

పెషావర్, ఏప్రిల్ 14

కోహాట్ జిల్లా సరిహద్దులోని దోర్ గ్రామంలో కొన్ని కొండజాతి సంస్థల సంయుక్త సమావేశం జరిగింది. రెడ్ షర్టులు, తహసీల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆ సభలో పాల్గొన్నారు.

ఆ సభలో భారత రాజకీయాల్లో కొండజాతులు కల్పించుకోరాదని నిర్ణయించారు. వారు కాంగ్రెస్ దృక్పథంతో ఏకీభవిస్తున్నట్లు కూడ తహసీల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జమాన్‌ఖాన్ అ. ప్రె. విలేఖరికితెలియజేశాడు.

## గవర్నర్ల సమావేశం

### పరిపాలన విషయాలు చర్చిస్తారు

న్యూఢిల్లీ, ఏప్రియల్ 14

అన్ని రాష్ట్రాల గవర్నర్ల సమావేశం ఏప్రియల్ 15—16 తేదీలలో జరుగుతుంది. వైస్రాయి సభను నడుపుతారు.

ఎప్పుడు ఏ మార్పు చేయాలన్నా గవర్నర్ల సమావేశం జరగడం మామూలు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి మూలస్తంభాలాంటి వారు గవర్నర్లు. ఏ చిన్న సంస్కరణకు కూడ వీరే అడ్డంకి. వీరిద్వారానే బ్రిటిష్ విచ్ఛిన్నకాండలన్నీ అమలుజరుగుతుంటాయి.

దేశంలో అంతఃకలహం వ్యాప్తిని హెచ్చించి దేశాన్ని విచ్ఛిన్నంచేయడానికి పూనుకున్న బ్రిటిష్ కుట్రలను వంగాలు గవర్నర్ ఈ. ఎ. తిప్పకుండ అమలు జరుపుతున్నారు. ఇలాంటి స్వతంత్ర విరోధకులైన కరుడుగట్టిన సివిలుద్యోగులు ఢిల్లీలో సమావేశమై చర్చలుసాగిస్తారు.

దేశంలో చిచ్చు పెట్టి చిన్నాభిన్నం ప్రకటన అమలుజరపడానికి వీరు ఆలోచిస్తారట. బ్రిటిష్ ప్రభుత్వం అధికారం అప్పగించమన్నది కాబట్టి ఆ తరువాత మెలా వదసాలో ఆలోచిస్తారని అనుకోవడానికంటే వేరే భ్రమ ఉండదు.

స్వాతంత్ర్యాన్ని ప్రజలనుండి దూరం చేయడమెలాగు? ప్రజల్లో అంతఃకలహాలు రెచ్చగొట్టడ మెలాగు? వైనికంగా కీలకస్థానాలను బ్రిటిష్ చేతపెట్టుకొని ఉంచుకోవడమెలాగు? ఇవే వీరు ఆలోచించబోయే విషయాలని గత చరిత్రను జ్ఞాపకం చేసుకుంటే తెలుస్తుంది.

ఇంతవరకు వైస్రాయి, కాంగ్రెస్ లీగు దృక్పథాలను తెలుసుకున్నారు. ఇప్పుడీ బ్రిటిష్ సామ్రాజ్యవాద దురహంకారులందరూ కలిసి సమాలోచిస్తారు. వీరి నిర్ణయాలను బ్రిటిష్ ప్రభుత్వానికి పంపుతారు. ఆ తర్వాతనే కాంగ్రెసు కోరికకుగాని, లీగు కోరికకుగాని బ్రిటిష్ బదులు చెబుతుంది. ప్రజాభిప్రాయం బ్రిటిష్ ప్రభుత్వానికి అవసరంలేదు. తమ సివిలుద్యోగులు ఏం చెబుతారు అనేదేవారికి ముఖ్యం. కాబట్టి ఈ గవర్నర్ల సమావేశానికి ప్రత్యేకత ఉంది.

అన్నిరాష్ట్రాల గవర్నర్లు సమావేశానికి వస్తున్నారు. బెంగాల గవర్నర్ కార్యదర్శి వస్తాడట. అస్సాం గవర్నర్‌గా కొత్తగా నియమించబడిన సర్ అక్బర్ హైదరీ కూడ సమావేశానికి వస్తారు.

## 'ఎర్రజెండా' పార్టీ నాయకుని విడుదల

### 45 రోజుల ఉపవాసం అనంతరం

రంగూన్, ఏప్రిల్ 14

45 రోజులనుండి ఉపవాసం చేస్తున్న 'ఎర్రజెండా' పార్టీ నాయకుడు కోశ్యావిన్‌ను నేడు ఇన్‌సిన్ జైలునుండి ప్రభుత్వం విడుదలచేసింది.

ఇన్‌సిన్ జైలులో ఖైదీలపై తుపాకులు కాల్చి చాలమందిని పోలీసులు చంపారు. తర్వాత వారిపై తీవ్రమైన నిర్బంధాలు ప్రయోగించారు. ప్రభుత్వంయొక్క ఈ దౌర్జన్యాలను నిరసిస్తూ కోశ్యావిన్ 45 రోజులక్రితం ఆమరణ నిరసనదీక్షను పూనుకొన్నారు. ఇప్పుడాయన స్థితి చాలా ప్రమాదకరంగా వుండడంచేత ప్రభుత్వం విడుదలచేసింది.

ప్రజాశక్తి
1947 ఏప్రియల్ 16 : బుధవారం

## జయప్రకాశ్ ప్రజాస్వామికుడా?

[illegible]

# మే దినోత్సవంనాటికి పార్టీఫండు వసూళ్లు పూర్తిచేయండి!

## ఆంధ్ర కమ్యూనిస్టుల అద్వితీయ కార్యదీక్షను నిరూపించండి!!

ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

బెజవాడ, ఏప్రిల్ 14

కామ్రేడ్స్,

[illegible]

భవదీయులు,
ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ

## ఏలూరు తోళ్ళ కార్మికుల విజయం

### యజమానులు దిగివచ్చారు

ఏలూరు, ఏప్రిల్ 13

ఏలూరు తోళ్ళ కార్మికులు 26-12-46 తేదీని తమ న్యాయమైన కోర్కెలు నిరాకరించుటచేత సమ్మె చేశారు. 21 రోజులు [illegible]

... కేసును, 21 మందిమీద కొట్లాట కేసునూ, 8 మందిమీద మోటబావిని తెగ్గోశారని మరొక కేసునుపెట్టి, మొత్తంమీద 48 వాయిదాలకు కోర్టులచుట్టూ త్రిప్పుచూ కార్మికులను [illegible]. యజమానుల తొత్తుగా పనిచేసే స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు బి. శ్రీనివాసరావు దీనికి ముఖ్యకారకుడు.

## మోటారు కార్మికుల విజయం

### సమ్మె తాత్కాలికంగా వాయిదా

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 14

తాడేపల్లిగూడెం [illegible] మోటారు కార్మికుల సమ్మె 13-4-47 నుండి జరుగవలసియున్నది. 11-4-47 న బెజవాడలేబరు కమీషను అఫీసరు తాడేపల్లిగూడెంతాలూకా తహశీల్దారు గారలు కలుగ జేసికొన్నారు. యూనియన్ లో ముఖ్యులుగా ఉండి పనిచేస్తున్న కారణంవలన పనులనుండి తీసివేయబడిన వారిలో కొమ్మండుగుర్ని వెంటనే పనులలో పెట్టుకొనుటకు యజమానులు అంగీకరించిన మీదట సమ్మెను మే 1 వ తేదీవరకు వాయిదా వేయవలసినదిగా కోరారు. [illegible] కోరినమీదట, కార్మికులు సమ్మెను మే 1 వ తేదీకి వాయిదా వేయుటానికి అంగీకరించారు.

## ప్రజాశక్తి సంపాదకుల డిటెన్షనుపై అసమ్మతి

### ఆంధ్ర సంపాదకుల తీర్మానాలు

మద్రాసు, ఏప్రిల్ 8

[illegible]

## రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల మహాసభ

బెజవాడలో ఏప్రిల్ 26, 27

## బెజవాడ తాలూకా యువజన మహాసభ

### ఏప్రిల్ 19 న తోట్లవల్లూరులో

బెజవాడతాలూకా ప్రథమ యువజన మహాసభ, తోట్లవల్లూరు గ్రామంలో యీ నెల 19 వ తేదీని జరుగుతుంది. కె. వి. [illegible]వయ్యగారు (బి. ఏ.) అధ్యక్షత వహిస్తారు. వెదురుగు పోటీలు వుంటాయి.

## తిరువూరు తాలూకాలో జమీందారుల కుట్రలు

### పోలీసుఉద్యోగుల మద్దతు

తిరువూరు, ఏప్రిల్ 9

తిరువూరు తాలూకా రైతుసంఘ కార్యకర్త పేట రామారావుగారిలా వ్రాస్తున్నారు:

తిరువూరు తాలూకా మల్లెం గ్రామం గంపలగూడెం ఎస్టేటులోనిది. ఈ గ్రామానికి 600 ఎకరాల అడవిఉంది. 1946వ సంవత్సరంలో జమీందారు టొగ్గు కాల్చాలనుగాను అడవి అమ్మివేశారు. [illegible]

... వచ్చినారని రిపోర్టు చేశారు. దీని ఆధారంగా చేసుకుని రైతులను అరెస్టు చేయుటకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. [illegible] జమీందారు అడవిని యిప్పటికి [illegible]. దీనిపై పోలీసుఅధికారులు చర్యతీసుకోలేదు. రైతులను సాధించుటకు జమీందారుకు తోడ్పడుచున్నారు. కావున ఇట్టి జమీందారీ తొత్తులైన అధికారులపై చర్య తీసుకొని రైతాంగమును జమీందారీ బాధనుండి కాపాడాలని తాలూకా రైతులు, కాంగ్రెసు నాయకులు ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయాలి.

## చల్లపల్లి జమీందారు పోరంబోకుల ఆక్రమణ

కాజ, ఏప్రిల్ 8

దివితాలూకా కాజ గ్రామంలో, స్మశానమునకు, రజకులు బట్టలు ఆరవేసుకొనుటకు, వర్షాకాలంలో పశువులు నిలుచుండుటకు వుపయోగపడే పోరంబోకను గ్రామములో కొందరికి యేవో ఆశలు చూపెట్టి, కొందరికి కూలియిచ్చితీసుకువచ్చి, పోలీసుసహాయంతో ఆక్రమించాలని చల్లపల్లి జమీందారు తీవ్ర కృషి చేశాడు.

కాజగ్రామంలోని కాంగ్రెస్-కమ్యూనిస్టు-మహమ్మదీయ ప్రజల ఐక్య ప్రతిఘటనవల్ల, జమీందారు ఎత్తులు సాగలేదు.

[illegible] ... బలం చేకూరింది. ప్రస్తుతం తాలూకాలో పోలీసురాజ్యం చేస్తోంది. యీ సమయంలోనే కాజ పోరంబోకును ఆక్రమించాలని జమీందారు పూనుకున్నారు. తిరిగి గ్రామ ప్రజలు ఐక్యతతో [illegible]. తమ అనాదిసిద్ధమైన హక్కును కాపాడుకోవటానికి గ్రామస్థులు నిశ్చయించుకొన్నారు.

కాంగ్రెస్ మంత్రివర్గం చల్లపల్లి జమీందారు చేసే పోరంబోకుల ఆక్రమణను వెంటనే అరికట్టాలని దివి తాలూకా రైతుసంఘ కార్యదర్శి కొల్లి [illegible]రామయ్యగారు వ్రాస్తున్నారు

## 8 వ కృష్ణాజిల్లా రైతు మహాసభ

తిరువూరు తాలూకా కంభంపాడులో ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది.



# గాజుల్లంక కాల్పుల నిరసిస్తూ గ్రామగ్రామాన సభలు జరపాలి

### కృష్ణాజిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 14

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి యిలా ప్రకటిస్తున్నారు.

ఈ నెల 10 తేదీనాటి రాత్రి తమ పొలాలనుండి రెల్లు బండ్లపై తోలితెచ్చుకొంటున్న గాజుల్లంక రైతులపై పోలీసులు దాయనట్ ఛార్జిచేసి, తుపాకులు కాల్చి, నలుగురి నిండు ప్రాణాలు బలిగొన్నారు. మరి నల్గురు తీవ్ర ప్రమాదస్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. [illegible]

... పాతంలో ముంచివేయుటకు సాహసించారు. ప్రజామంత్రుల పరిపాలనలో ప్రజల రక్తం ప్రవహించింది. అసువులు కోల్పోయినవారి బంధుమిత్రులకు, కోటి రైతాంగానికి కాంగ్రెస్ మంత్రులేమి సమాధానం చెప్పుతారు? గాజుల్లంకలో ప్రవహించిన రైతుల రక్తం కాంగ్రెసు ప్రతిష్ఠకు తీరని కళంకం.

రైతాంగం ఈ ఘటనలనుండి ఒక ముఖ్య సత్యాన్ని గుర్తించాలి. రైతులు తమ హక్కులను ఐక్యసంఘటితశక్తిద్వారానే కాపాడుకోగల్గుతారు. రాజకీయ బేధాభిప్రాయాలను మరచి ఐక్య కంఠంతో వెంటనే జిల్లాలో వున్న రైతులు, కూలీలు, యువకులు, విద్యార్థులు స్త్రీలు కార్మికులు గ్రామగ్రామాన బహిరంగసభలు జరిపి పోలీసుల కిరాతక చర్యలను ఖండించాలి

అనధికార విచారణ జరపాలని. ఈ దురాగతాలకు కారకులైన పోలీసు ఉద్యోగస్థులను శిక్షించాలని రైతుల పొలాలను రైతులకు అప్పజెప్పాలని, రిజర్వుపోలీసులను వెంటనే లంకలనుండి పిలిపించాలని, చనిపోయినవారి కుటుంబాలకు తగిన పరిహారం యివ్వాలని, జమీందారు గూండాచర్యలను తీవ్రంగా అణచాలని, సభలో తీర్మానాలు చేసి వానిని ప్రభుత్వానికి పంపించాలి.

ఈనెల 20 వ తేదీన జిల్లాలోని గ్రామకేంద్రాలలోను, పట్టణాలలోను బ్రహ్మాండమైన ప్రదర్శనాలు, సభలు జరిపి పై కోర్కెలపై తీవ్ర ఆందోళన సాగించి ప్రభుత్వాన్ని కదలేటట్లు చేయాలి.

[illegible] ... శ్వరం మందీ రైతులపై సాగిస్తూన్న దౌర్జన్యాలు ప్రజలకు తెలియనివికావు

మద్రాసు ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగచేసుకొని గాజుల్లంక కాల్పులకు కారకులైన జమీందారునూ, దీనిని ప్రోత్సహించినవారి తొత్తులనూ, అమలుజరిపినపోలీసు ఉద్యోగస్తులనూ, బహిరంగ విచారణజరిపి శిక్షించాలని కోరుతున్నాను.

## జిల్లా యువజన నాయకుల ఖండన

బెజవాడ, ఏప్రిల్ 12

కృష్ణాజిల్లా యువజనసంఘ అధ్యక్ష కార్యదర్శులు, శ్రీ తాతినేని సూర్యప్రకాశరావు, వై. వి. కృష్ణారావుగార్లు యిలా ప్రకటిస్తున్నారు:

"తరతరాలనుండి అనుభవిస్తూన్న శేరీ భూములనుండి గాజుల్లంక రైతులను పోలీసు మద్దతుతో తొలగించడానికి కాంగ్రెస్‌మంత్రుల హయాంలోనే చల్లపల్లి జమీందారు పూనుకొన్నారు. జమీందారు మద్దత్తులో, ప్రజారక్షణ' దళ్యం యిచ్చిన హక్కులతో మత్తెక్కిన రిజర్వుపోలీసులు, గ్రామస్థులపై దాడిచేసి, నిరపరాధులైన ఒకస్త్రీని, ముగ్గురు రైతులను కాల్చి చంపారు. పెక్కుమందికి గాయాలు తగిలినవి.

[illegible]

## జిల్లా రైతుసంఘ కార్యదర్శి నిరసన

బెజవాడ, ఏప్రిల్ 13

[illegible]

## జిల్లా వ్యవసాయకూలీ మహాసభకు విరాళాలు

ఎలమర్రు, ఏప్రిల్ 8

కృష్ణాజిల్లా కూలీ మహాసభ జయప్రదంగా చేయాలని ఎలమర్రుగ్రామ వ్యవసాయకూలీ, రైతు, మహిళా వర్కర్లు నడుంకట్టారు. దళములుగా యేర్పడి విరాళములు ప్రోగుచేస్తున్నారు. కూలీ దళం కూలీపేటలలో కుటుంబానికి అర్ధరూపాయి. దూపాటి చొప్పున ఒక్కరాత్రిలో రు 50/- లు వసూలు చేసారు. మహిళా వర్కర్లు 120 మంది మహిళలలో రెండు రోజులలో 2 బస్తాలు బియ్యం. యితర ఆహారవస్తువులు వసూలు చేసారు. కమమూరు రైతులు కిష్టయ్యగాను రెండు తుమ్మచెట్లు యిచ్చారు తోట్లవల్లూరు రైతులు 60 గుమ్మడికాయలు వాగ్దానం చేసారు.

మహాసభ ఏప్రిల్ 26, 27 తేదీలలో ఎలమర్రులో జరుగుతుంది. ప్రతి కూలీ సంఘంనుండి కూలీసంఘ విరాళములకుగాను కనీసం తప్పకుండా ఒకరూపాయిని వెంట తీసికొనిరావాలి. ప్రతినిధి రుసుము క్రిందగాని, సౌహార్ద్ర ప్రతినిధి రుసుముక్రిందగాని ఒక అర్ధరూపాయిని మహాసభ కొలమందు యివ్వవలసి వుంటుంది. కూరలరూపంలోగాని, బియ్యం రూపంలోగాని, ధనరూపంలోగాని యెవరికి తోచినట్లువారు మహాసభకు తోడ్పడవలసిందని రైతు, కూలీ సోదరులకు జిల్లా వ్యవసాయ కూలీ సంఘాధ్యక్షుడు గుంటూరు బాపనయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గుంటూరుజిల్లా యువజనమహాసభ

19 తేదీ రాత్రి అంబికా చక్రవర్తి ఇండోనేషియా ప్రతినిధులు [illegible]

## పిడుగురాళ్ల ఫిర్కా ఆహారమహాసభ

పిడుగురాళ్ళ, ఏప్రిల్ 10

పిడుగురాళ్ళ ఫిర్కా ఆహార మహాసభ ది 9—4—47 పిడుగురాళ్ళలో పూనం వెంకయ్యగారు (బ్రాహ్మణపల్లి ఆహారకమిటీ అధ్యక్షులు) అధ్యక్షతక్రిందజరిగినది. ఆహ్వాన సంఘము తరఫున జనాబ్ మహమ్మద్ హుస్సేన్ సాహెబుగారు ఇంతవరకు ఆహార సమస్యవిషయంలో ఆహ్వాన సంఘము తరఫున జరిగిన పనిని వివరించారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి, [illegible]

... అన్నిపార్టీల ప్రతినిధులకు స్థానమిచ్చి ఎన్నికలద్వారా కమిటీలను పునర్నిర్మించాలని, ప్రస్తుతం పల్లపుతాలూకాలనుండి మెట్ట తాలూకాలకు ధాన్యం చేరడానికి మధ్య వర్తకులద్వారా ఖర్చులు పెరిగిపోతున్నందున మిగులు గ్రామాలనుండి ధాన్యంతెచ్చు కునే అవకాశం ఆహారకమిటీలకే యివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

తాలూకాను స్వయం పోషకం చేయడానికి కోనంకి, బట్టుపాలెం, జమ్మలమడక, మంచికల్లు, మేళ్ళవాగు ప్రాజక్టులను నిర్మించాలి. బంజరు భూములను నాగుకివ్వాలని అడవులను నాగుకులాయకైన నోయంటి కాగిత, పిడుగురాళ్ళ వారెన్లు. మాదెనపాడు కమగిరి, వారెన్టులలోని భూములను వ్యవసాయ కూలీలకు విమ్నజాతులవారికి సాగుకివ్వాలని తీర్మానించారు.

## దొంగవ్యాపారుల అరెస్టు

మెడ్రాస్, ఏప్రిల్ 11

దొంగవ్యాపార నిర్మూలన శాఖవారు వుత్తరమెడ్రాసు బట్టషాపులు సోదాచేశారు. 3 లక్షల రూపాయిల విలువ చేసే 76 బేళ్ళు ముద్రలులేని గుడ్డ పట్టుబడింది.

ఆ షాపులకు సంబంధించిన 8 మంది వర్తకులను అరెస్టుచేశారు.

## ఏలూరు ప్రముఖ వర్తకుల అరెస్టు

ఏలూరు, ఏప్రిల్ 10

అక్రమ నిలవలు చేసినందుకు, కొబ్బరి నూనె బ్లాక్ మార్కెట్టు చేసినందుకు, పోలిశెట్టి గోవిందరావు, మిల్లు యజమానిని, అత్యం సత్యం సదారి వర్తకుని స్పెషల్ బ్రాంచి సి. ఐ. డి వారు అరెస్టుచేయించారు. పోలిశెట్టివారి యింటిలో 20 బస్తాల ధాన్యం, 12½ బస్తాల బియ్యము, 2 బస్తాల పంచదారయు, దొరికినవి. అత్యం సత్యంగారి యింటిలో సుమారు 850 గజాల మిల్లుగుడ్డ [illegible]

# చీరాలలో తిండికరువు

## రోజూ 300 కుటుంబాలు పస్తులుంటున్నాయి

## 'బువ్వ బువ్వ' అంటూ చిన్నబిడ్డల ఆక్రందనాలు

చీరాల, ఏప్రిల్ 12

చీరాలనుండి యన్. వి. యస్. తల్పయాగారిలా వ్రాస్తున్నారు.

వారంరోజులనుండి చీరాలలో రేషన్ డిపోలలో బియ్యం వుండడంలేదు. 9వ తేదీనుండి ప్రతిరోజూ సగటున 300 కుటుంబాలు పొయ్యి వెలిగించడంలేదు. తిండిలేకప్రజలు కడుపులోమంట, కాళ్ళుచేతులు తీపులు, జ్వరం మొదలయిన వ్యాధులకు గురి అవుతున్నారు. ఒక స్త్రీ బిడ్డలను వెంటబెట్టుకొని రేషనుడిపోముందు పడిపోయి భోరున ఏడ్చింది. దీనికు ఏమీతోచక డిపోలోవున్న కాళీగోతాలను దులిపితే తవ్వెడుగింజలు దొరికాయి. ఆ తవ్వెడు యిచ్చి పంపారు.

ఇచ్చే రేషనయినా కార్మిక కుటుంబాలలో చిన్నపిల్లలకే చాలడంలేదు. వారంలో నాల్గు రోజులు దొంగమార్కెట్‌లోనే కొనుక్కొంటున్నారు. దొంగమార్కెట్‌లో 1-0-0 కు 8 గిద్దలు (తవ్వెడు) అదయినా కావ్యగిద్దాలు పట్టుకొని జతిమాలితేనేగాని యివ్వడంలేదు. ఆ 8 గిద్దలలోనూ పొట్టు బెడ్డలు ఒక గిద్దెకు పోతుంది—ప్రజలలో భీతావహం ఏర్పడింది. బియ్యం యికమీదట అసలు దొరకవు కాబోలునని ఆందోళన పడుతున్నారు. "బువ్వ-బువ్వ" అంటూ బిడ్డలు తల్లిదండ్రుల కాళ్ళను చుట్టుకొంటున్నారు. [illegible]

... మిల్లులలో విచారిస్తే 1500 [illegible] పంపినట్లు రుజువయింది. [illegible] వారిపై ఎట్టి కేసు పెట్టలేదు.

గుడ్డలపంపకానికి రేషన్ [illegible] చేసి రెండుమాసాలు దాటింది. [illegible] వరకూ ప్రజలకు కార్డులు యివ్వలేదు.

కిరసనాయిలు, కొబ్బరినూనె [illegible] మొదలైనవి గూడా పేదలకు దొరకటంలేదు. దొంగమార్కెటులో విపరీతమైన ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వం వెంటనే [illegible] తీసుకోకపోతే పరిస్థితులు విషమిస్తాయి.

## నెల్లూరు జిల్లాలో కరువు

### ఎగుమతులు ఆపాలని

### జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

నెల్లూరు, ఏప్రియల్ 1[illegible]

నెల్లూరుజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి రావిపాటి మహానందగారిలా వ్రాస్తున్నారు:

నేను ఈ మధ్య మెట్ట తాలూకాల్లో కొన్ని ముఖ్యమైన గ్రామాలను చూచినాను. [illegible]

# బీరార్ ప్రాంతాలను నైజాంకు పోనీరాదు

## మహారాష్ట్రులు ప్రతిఘటించాలి

### ఐక్య మహారాష్ట్ర సమావేశంలో శంకర్రావుదేవ్ ఉపన్యాసం

బెల్గాం, ఏప్రియల్ 14

ఐక్య మహారాష్ట్ర సమావేశం బెల్గాం (నర్సుకవాడేవ్) లో ఆది, సోమవారాలు జరిగింది. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన శంకరరావుదేవ్ బీరార్ జిల్లాలు నైజాంకు కావాలన్న పిల్లా ప్రకటనలను ఖండిస్తూ ఇల్లా చెప్పారు.

"1948 జూన్‌లో అధికారం చేపట్టే దెవ్వరు బీరార్‌లోని 4 జిల్లాలూ కేంద్ర యూనియన్‌లోనే వుంటాయి. బీరార్‌నుంచి రాజ్యాంగసభకు పంపిన ప్రతినిధులు బ్రిటిష్ భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రతినిధుల మాదిరిగానే, అదే పునాదిమీద ఎన్నుకోబడ్డారు. ఈ విషయం చాలదా బీరార్ నైజాంకు లేదని మంత్రివర్గ రాయబారుల భావం తెలపడానికి? బ్రిటిష్ ప్రభుత్వం తన మాట తప్పి బీరార్‌ను నైజాంకిస్తే ప్రజలు ప్రతిఘటిస్తారు. వాటో ట్లమాట చెల్లితే శాంతి యుతంగాను చెల్లకుంటే మరొక విధంగాను పోరాటం, ప్రతిఘటన సాగిస్తుంది.

"బీరార్ నైజాంకు పోకుండా ప్రజలు ప్రతిఘటించడానికి తయారుకావాలి.

"రాష్ట్రాలను భాష సంస్కృతుల పునాదుల మీద పునర్నిర్మించాలనే విషయాన్ని కాంగ్రెసు ఆమోదించింది, అవిధంగా మహారాష్ట్ర భాష మాట్లాడే ప్రాంతాలన్నీ కలిపి ఏకరాష్ట్రం చేయబడతాయి."

"మధ్య రాష్ట్రాలలోని 8 జిల్లాలు, బీరారు గొండాయిటి. రాష్ట్రంలోని 10 జిల్లాలు మొందు ఒకటి చేరబడాలి. ఐక్యమహారాష్ట్ర నిర్మాణంలో ఇది మొదటిదశ. రెండవదశలో దక్షిణపువున్న మహారాష్ట్రం మాట్లాడే కొల్హాపూర్ మాదిరిసంస్థానాలు, నైజాంలోని భాగాలు దానిలోకి చేర్చబడాలి. మూడవ దశలో పోర్చుగీసు గోవా చేర్చబడాలి. ఏమైనాసరే మహారాష్ట్రులందరూ ఐక్యమహారాష్ట్రంలోకి తీసుకురాబడతారు."

## మచిలీపట్నం మాదే బీరారూ మాదే

### నైజాం కోరికలు తీగలు సాగుతున్నాయి

హైదరాబాదు, ఏప్రిల్ 12

కొమ్మిరద నైజాం సంస్థాన ఆర్థిక మహాసభలో వుపన్యసిస్తూ ఆదనపులాబాలవన్నంకాల కమీషనర్ నవాబ్ బహద్దర్ ఆబ్దువ్వరాంవయ్యద్ ఈవిధంగా చెప్పారు.

"ఒకప్పుడు మచిలీపట్నం నైజాందే. దేశంయొక్క ఆర్థిక - వ్యాపారాభివృద్ధికి ఆ రేవు మరల సంస్థాన ప్రభుత్వానికి త్వరలోనే అవసరపడుతుంది. 1802 నాటి సంధి ప్రకారం అది సంస్థానానికి వొప్పచెప్ప వలసి వుంటుంది."

ఇల్లిచ్పూర్‌లో ఒక బహిరంగసభలో వుపన్యసిస్తూ నైజాం దివాను సర్ మీర్జా ఇల్లా చెప్పారు:

"1724 నాటి యుద్ధం తర్వాత బీరార్ ఇల్లిచ్పూర్‌లు నైజాం నవాబు పాలనలోనే వుంటూవచ్చాయి. ఇల్లిచ్పూర్‌లో ముస్లిములు, వారి విజ్ఞానం హెచ్చు. అది బీరారు రాజధాని. అవి రెండూ నైజాం పాలనలోనే మరల అవతరిస్తాయి."

## అస్సాం సత్యాగ్రహం

సిల్హెట్, ఏప్రిల్ 14

సిల్హెట్ జిల్లా ముస్లింలీగ్‌యొక్క కార్యవర్గం సంపూర్ణ సత్యాగ్రహం ప్రారంభించ బోతూ, సందర్భమందిని నైక్యరు వసవడానికి నిర్ణయించింది. పోలీసు జులుం తీవ్రంగా వుండబోతుంది.

## మడగాస్కర్ ప్రజాప్రతినిధుల అరెస్ట్

### కమ్యూనిస్టుపార్టీ ఖండన

పారిస్, ఏప్రియల్ 14

మడగాస్కర్ దీవిలో (ఆఫ్రికా తూర్పున ఉన్న ఫ్రెంచి వలసదేశం) ఇటీవల ప్రారంభమైన ప్రజా విప్లవానికి ముఖ్య కారకులంటూ ఫ్రెంచి ప్రభుత్వం అయిదుగురు శాసనసభ్యులను అరెస్టు చేసింది. గత ఎన్నికల్లో వీరు మడగాస్కర్ నుండి ఎన్నుకోబడినవారు. ముగ్గురు కౌన్సిల్ (పైశాసనసభ) సభ్యులు. ఇద్దరు అసెంబ్లీ సభ్యులు. వీరిపై కేసులు పెట్టబోతున్నారు.

ఫ్రెంచి ప్రభుత్వపు సామ్రాజ్యవాద విధానాన్ని ప్రతిఘటిస్తూన్న కమ్యూనిస్టుపార్టీ ఈ అరెస్టులను ఖండించింది "మడగాస్కర్‌లో శాంతి స్థాపనకు ఈ అరెస్టులు మార్గం కాదు" అని కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'లాహ్యూమానిటీ' విమర్శించింది.

## ఫ్రెంచి రాజ్యాంగంపై దాడికి డిగాల్ కొత్తపార్టీ

పారిస్, ఏప్రిల్ 14

ఫ్రాన్సులో నియంతృత్వాన్ని స్థాపించదలచుకున్నవారంతా కలిసి 'పీపుల్స్‌రాలీ' అని ఒక కొత్తపార్టీ పెట్టారు. దానికి నాయకత్వాన్ని డిగాల్ ఈ వేళ స్వీకరించాడు.

కొన్ని పార్టీలు కలిసి రాజ్యాంగాన్ని వదపడంజాగుచేదనీ, దీనిని సరిచేయడానికి కొత్త పార్టీ బయలుదేరిందని డిగాల్ ప్రకటించాడు. ప్రజలందరూ తన పార్టీలో చేరాలని కోరాడు.

## అమెరికా విధానంపై భద్రతాసంఘంచర్చ

### గ్రీసు టర్కీలకు సహాయంపై మిత్రరాజ్య అజమాయిషీఉండాలి

న్యూయార్కు, ఏప్రిల్ 14

గ్రీసు టర్కీలను గురించి అమెరికా తీసుకున్న వైఖరిపై భద్రతా సంఘంలో చర్చలు ఈవేళ తిరిగి సాగింది

"అమెరికా ప్రతినిధి కోరినట్లు గ్రీసులో పరిహద్దు రక్షణకమిటీ నుంచడం గ్రీసు అంతరంగిక విషయాల్లో జోక్యం కలిగించుకోవడమవుతుంది"ని ఆస్ట్రేలియా ప్రతినిధి ఖండించాడు.

యుగోస్లావియా ప్రతినిధి కూడా ఈ సూచనను ఖండించాడు.

సోవియట్ ప్రతినిధి గ్రోమికో మళ్లీ ఇలా అన్నాడు:

"గ్రీసు టర్కీలలో వ్యక్తిగతంగా ఇలాంటి జోక్యంకలిగించుకోవడం మిత్రరాజ్యసమితియొక్క అధికారానికి భంగకరం. కాబట్టి అమెరికాచేయదలచుకున్న సహాయం మిత్రరాజ్యసమితి తనిఖీకింద జరగడానికి ఒక అజమాయిషీ సంఘాన్ని నియమించాలన్న సోవియటు సూచనను వెంటనే ఆమోదించాలి. ఈ సూచనపై నిర్ణయాన్ని వాయిదా వేయాలని అమెరికా ప్రతినిధి పట్టు బడుతున్నాడు, అంటే దానిని వీటోచేయడానికి అతను సిద్ధపడుతు న్నాడన్నమాట," అని గ్రోమికో అన్నాడు.

సమావేశం గురువారం నాటికి వాయిదా పడింది.

## మాస్కో సమావేశంపై విషప్రచారం

### 'టాస్' ఖండన

మాస్కో, ఏప్రిల్ 14

మాస్కో సమావేశంలో కలుగుతున్న అభిప్రాయ భేదాలను గురించి అతిశయోక్తులు ప్రకటిస్తూ, ఆ సమావేశం భగ్నంకాక తీరదనే వాతావరణాన్ని కలిగించడానికి ప్రయత్నిస్తున్నవారిని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' తీవ్రంగా ఖండించింది.

నాలుగు లండన్ పత్రికలను, రెండు అమెరికా పత్రికలను, ఒక ఫ్రెంచి పత్రికను, ఒక ఫ్రెంచిరేడియోవ్యాఖ్యాతను ఇది పేర్కొంది.

"మాస్కో సమావేశంవంటి ప్రధాన ఘటనలను పరిశీలించడానికి తగిన యోగ్యత, నిష్పాక్షికదృష్టి వీరికిలేదు. అసలు సమావేశం ప్రారంభం కాకముందే, అంతర్జాతీయ సహకార విముఖులు, అది భగ్నంకాక తప్పదనే ప్రచారం ప్రారంభించారు," అని టాస్ ఖండించింది.

# ఆంధ్రలో ఆకలి యాత్రలు నలుగురి అరెస్టు

## ప్రభుత్వోద్యోగుల దుర్నీతి ఫలితంగా సత్తెనపల్లి తాలూకాలో కరువు

(మా విలేఖరి)

సత్తెనపల్లి, ఏప్రిల్. 11

సత్తెనపల్లిలో నెలనుంచి ఆహారసమస్య తీవ్రరూపం దాల్చింది. పేదలు గెనుసుగడ్డలు తింటూ బ్రతుకుతున్నారు. రేషన్‌షాపులకు ధాన్యం సప్లయి చేయండని పెటిషన్లు, మహజర్లు పంపారు. అప్పట్లో తాత్కాలికంగా ఆ వారానికి వచ్చినై. మళ్ళీ రాలేదు. ప్రజల్లో హాహాకారాలు చెలరేగినై.

7 వ తేదీన జనం కట్టలు తెంచుకొని వీధుల్లోకి వచ్చారు. దీనివల్ల ఫలితంలేక 600 మంది ప్రజలు తాలూకా సప్లయి ఆఫీసర్‌తో చెప్పుకుందామని వెళ్ళారు. ఆయన తహశీల్దారువద్దకు పరుగెత్తాడు. మళ్ళీ అక్కడకు చేరింది జనం. అప్పటికి 100 బస్తాల బియ్యం 1120 బస్తాల జొన్నలు స్టాకువున్నది గౌనులో. వారంలో ఒక రోజుకు మాత్రం బియ్యం. మరొకరోజుకు ఎన్నాళ్ళనుండో నిల్వవున్న జొన్నలు మొత్తం 2 రోజులకు మాత్రం పర్మిట్ చేస్తానన్నారు. కాని వారం రోజుల రేషన్ ఇవ్వాలని ప్రజలు కదలమన్నారు. అధికార్లు యిద్దరు పోలీసులను పిలిపించుకున్నారు. ప్రజల అసంతృప్తిని చూచి పోలీసులు గూడా జారుకున్నారు. అక్కడినుంచి కదలకుండా నున్న ప్రజలు "రెండురోజుల క్రితమే జొన్నలు వస్తే యిప్పటిదాకా పర్మిట్లు యివ్వకుండా ఏమి చేస్తున్నారని" నిలదీసి అడిగారు. చివరకు వారంరోజులకు అధికారి రేషన్ అనుమతి ఇవ్వవలసి వచ్చింది.

అన్నకాస్తఫ సత్తెనపల్లికేచేస్తే ఇక పల్లెగ్రామాల స్థితి మరీ అధ్వాన్నమైంది. 9 వ తేదీ మాదల గ్రామంనుంచి 50 మంది కూలీలు డెప్యుటేషన్ రాగా టి. యస్. ఓ. లోపలికిపోయి తలుపు వేసుకొన్నాడు. 420 బస్తాలు జొన్నలు వేశాను. ఇక మాట్లాడితే ఏమవుతుందో లోపలినుండి సమాధానం చెప్పి పంపాడు. 9 వ తేదీ తహశీల్దారు గుంటూరు వెళ్ళి ఉన్నతాధికార్లతో సంప్రదించాడు. 10 వ తేదీ తిరిగి సత్తెనపల్లివచ్చి సబ్‌యిన్‌స్పెక్టర్లను పిలిపించుకున్నారు. మధ్యాహ్నంనుంచి కో-ఆపరేటివ్ స్టోర్సు ఆఫీసువద్ద, డాక్టరు శీతారామశాస్త్రి, వాసిరాంపీరబదరావుగార్ల యిండ్లవద్ద బేడ్లన్నుతో పోలీసులను కాపలాపెట్టారు. పోలీసు అధికార్లు క్రిష్టియన్‌పాలెంవెళ్ళి నోరువత్తని జూలుం చేస్తూ కమ్యూనిస్టుల ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నించారు. వసుల ఆఫీసు గుర్తుల (1) అంకాళ కంభలింగ (2) చిరా పెనుమంచయ్య, (3) ఈదిన హనుమయ్య (4) షేకబడే సాహెబులను అరెస్టు చేశారు. ఇంకా యితరులకోసం వెదుకుతున్నారు. షేకబుదేను అరెస్టు చేశారని తెలిసి 'మేముగూడా వస్తామని' సాహెబులంతా పోలీసు స్టేషనుకు వచ్చారు. జైలులోని వారికి 'మిమ్మల్ని కమ్యూనిస్టులే రెచ్చగొట్టారా' అని అడిగితే కాంగ్రెసువారు, కమ్యూనిస్టులుకాదు, మా ఆకలే మమ్మల్ని యీ విధంగా అడిగేటట్లు చేసిందని సమాధానం చెప్పారు.

అరెస్టు చేసినవారిని జామీనుపై సాయంత్రం విడుదల చేశారు. ఆహార ధాన్యాలకు బదులు రిజర్వును దంపుతారని అనుకుంటున్నారు.

# భారతీయులేకం గావాలి

## బొంబాయిలో సర్దార్ పటేల్ ఉపన్యాసం

### లీగ్‌కు బెదిరింపు, నరేంద్రులకు బుజ్జగింపు, ఆదివాసులకు లాలింపు

బొంబాయి, ఏప్రిల్ 14

నేటి సాయంకాలం చౌపట్టీలో తాత్కాలిక ప్రభుత్వ సభ్యులు సర్దార్ పటేల్ ఐక్యత కావాలంటూ ఈవిధంగా ఉపన్యాసం చేశారు.

"హిందువులూ - ముస్లిములూ ఐక్యం అయినా కాకున్నా, 1948 జూన్ జరుగుకు బ్రిటిషువాళ్ళు వెళ్ళిపోతారు. అనంతర్యాగాలు చేసి అతిశేరిన కాంగ్రెసువారులు తమమీద పడబోయే బాధ్యతలను ఎదిరిరు.

"ఏదోవిధంగా లీగ్‌తో పేచీలు పరిష్కరించుకోవడం అవసరం. దానికి రెండే రెండు మార్గాలు. కత్తిదూసి విభజించడానికి వీలులేదు. ఒకవేళ విభజించాలని అన్నా చర్చలు సాగించడం ఉచితం. దౌర్జన్య విధానం అవలంబించడంవలన ఎవ్వరికీ ప్రయోజనం లేదు. విదేశీ ప్రభుత్వం, దేశీయులు ఒక సమాధానానికి రావిదే దానిమీద విభజించి ఇవ్వలేదు. అందుచేత లీగ్ ఇంగ్లీషువాళ్ళకేసి చూచి లాభంలేదు. కాంగ్రెసు చర్చించడానికంటూ పంపిన ఆహ్వానాన్ని లీగు అంగీకరించి తన ప్రతినిధులను పంపడం మంచిది.

### సంస్థానాధీశులకు విజ్ఞప్తి

"సంస్థానాధీశులు బ్రిటిషువాళ్ళ బంట్లు కాని ఇప్పుడు స్వతంత్ర భారతదేశంతో తమ కాపిన బంధాల ఏలా వుండాలో నిర్ణయించుకోవలసిన సమయం వచ్చింది. దేశంలోని హిందూ - ముస్లిం విభేదాలను మీ స్వార్థం కోసం వుపయోగించుకోవద్దని, అది వారికే నష్టమని వారికి నా విజ్ఞప్తి సంస్థానాలు పోవాలని నా కోరికకాదు. రాజ్యాంగసభలో చేరడానికేమీసందేహించవద్దు. వచ్చేస్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి తోడ్పడండి ప్రజలకు ప్రాతినిధ్యం వహించే వారిని రాజ్యాంగసభకు పంపండి.

### కమ్యూనిస్టులపై విసురులు

"కమ్యూనిస్టులు మంచి ధైర్యవంతులు. స్వార్థత్యాగులు, పట్టుదలగలవాళ్ళు, కాని వారు కాంగ్రెసును విచ్ఛిన్నం చేయడానికై పూనుకొన్నారు. కాంగ్రెసును అపఖ్యాతి పాల్పడడానికై అన్నిమూలలా సమ్మెలు, కల్లోలాలు లేపుతున్నారు. దానివలన ప్రజలు అవసరమైన వస్తువులు దొరకక ఇంకా ఎక్కువ బాధలకు లోనుగావలసి వస్తుంది.

"కాంగ్రెసు మంత్రివర్గం అధికారంలో వుండగా పోలీసులంచే సమ్మె చేయించడంలో పొడుషం ఏముంది? సామ్రాజ్యవాదుల మాదిరిగా క్రూరంగా అణచివెయ్యలేనే ధైర్యంలేకనే కాదా వారిట్లు చేయడం? ఏదేశీయుల పాలనలో ఏపడంగా చేసినా, మన వాళ్ళే అధికారంలో వుండగా ఈవిధమైన పద్ధతులు కలిగించడం ఉపయోగంకాదు.

### సోషలిస్టులకు బుజ్జగింపు

"పేరుమార్చుకొన్నా సోషలిస్టులు కాంగ్రెసువాదులే. వారు కాంగ్రెసుద్వారానే దేశసేవ చేస్తున్నారు. రహస్యంగా పనిచేయవలసినరోజులు పోయాయి. బయటికివచ్చి మాటాడని సంబెయ్యండి. పదిహేనునెలలు ఓపికపట్టండి. కాంగ్రెసునుంచి సోషలిస్టులు తొలగిపోవలసిన పనిలేదు. ఈక్లిష్టసమయంలో కాంగ్రెసుతో వున్న మతభేదాలు సర్దుకొనండి. బ్రిటిష్‌వాళ్ళు పోయాక కమ్యూనిస్టులు, సోషలిస్టులు తమశక్తినంతా చూపి తమగమ్యాన్ని సాధించుకోవచ్చును.

### కాంగ్రెసువాదులకు హెచ్చరిక

"కాంగ్రెసు బలపడేటట్లు చూడడం కాంగ్రెసువాదుల కర్తవ్యం. మీలో మీకున్న విభేదాలు మరవండి. కాంగ్రెసుప్రభుత్వాలతో చేతోడు వాదోడుగా పనిచేయండి. కాంగ్రెస్ కమిటీలు మంత్రివర్గాల విధానాన్ని కూడా మార్పగలగుతాయి.

"హిందూముస్లిములం ఏకమై దేశంలో సహజీవనం చేయవలెను, మనవ్యక్తిశక్తిని ఉపయోగించి నూతన పద్ధతులపై దేశాన్ని పునర్నిర్మిద్దాం. అప్పుడే ప్రపంచఘటనలలో భారతదేశం గౌరవయుతంగా పనిచేయగలదు."

## నౌఖలీ కల్లోలాలకై గాంధీజీ ఉపవసిస్తారా?

### ప్రార్థనోపన్యాసంలో సూచన

పాట్నా, ఏప్రిల్ 14

నేడు బంకిపూర్ మైదాన్‌లో ఉపన్యసిస్తూ గాంధీజీ ఇల్లా చెప్పారు:

"నౌఖలీలో పరిస్థితులు చెడుతున్నాయని వింటున్నాను. అదే నిజమని నిరూపించబడితే ఉపవాసానికి దిగవలసిన అవసరం ఏర్పడుతుంది. నౌఖలీలో పని పూర్తి చేయకుండా బీహార్ వచ్చిన అపరాధానికి ప్రాయశ్చిత్తంగా ఉపవసించవలసి రావచ్చు. కాని, అదింకా నిశ్చయపడలేదు.

"వైస్రాయి వ్యక్తిగత సంభాషణలలో కూడా రావే అతడు వైస్రాయి నన్నారు ఆయన మాటను మనం నమ్మవచ్చు. బ్రిటన్ తన పరిపాలనా కాలంలో కల్లోలాలు తప్పకుండా కలిగించలేదనే అపఖ్యాతి పాల్పడకుండా వుండాలంటే అధికార సమర్పణం శాంతంగా జరిగిపోవాలి. స్వతంత్రం అందుబాటులోకి వచ్చిన సమయంలో కీచులాడుకోవడం బాగులేదు.

"బీహార్ ప్రజలు నాకు తోడ్పడి, ముస్లిములు నిర్భయంగా వుండగలుగుతామని చెప్పేటంత ధైర్యం వారిలో కలిగిస్తే అప్పుడు నౌఖలి వెళతాను.

"నేను పూర్వపద్ధ స్థానంలోవుంటే పడమటి బెంగాల్ అంత తీవ్రంగా ఏలవిడిపోగోరుతుందో స్పష్టంగా తెలుసుకొని వుండేవాడిని. ముస్లిములకు, వారికి వచ్చిన బొకర్యాలు చూపి వారిలో విడిపోవాలనే భావం పోయేలాగ చేసేవాడిని. దౌర్జన్య పద్ధతులవలన పాకిస్తానూ, హిందూస్తానూ కూడా అధించలేమని గుర్తించండి."

## పాలస్తీనాపై మిత్రరాజ్య సమావేశం

### ఈనెల 28 వ తేదీన జరుగుతుంది

న్యూయార్కు, ఏప్రిల్ 18

పాలస్తీనా సమస్యను గురించి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరపడానికి అగ్రరాజ్యాలు అంగీకరించాయి. ఇతర సభ్యులుకూడా ఎక్కువమంది సమ్మతించారు. ఈ సమావేశం ఏప్రియల్ 28 నాటికి నిర్ణయించబడింది.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada

# END OF ISSUE